## Sri Anjaneyam - by Krishna Vamsi

Back

| | |
|---|---|
| Language | : Telugu |
| Music Director | : Mani Sharma |
| Lyric Writers | : Veturi, Sirivennela Seetarama Sastry |
| Singers | : SPB, Sankar Mahadevan, Tippu, Mallikarjhun, Sreya Ghosal, Chitra, Sunita |
| Actors | : Nitin, Charmi |
| Director | : Krishna Vamsi |
| Reviewer | : SKU |

నితిన్, చార్మి, అర్జున్ ప్రధాన పాత్రల్లో స్పెషల్ ఎఫెక్ట్ లతో దర్శకుడి గా తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ సృష్టించుకున్న



కృష్ణ వంశీ దర్శకత్వ లో వస్తున్న తదుపరి చిత్రం "శ్రీ ఆంజనేయ భక్తి రస చిత్రం కనుక, పాటలు కూడ అధికశాత భక్తి ప్రధానమై గీతాలే. అందువలన కాజువల్ బైపు పాటలు కాదు. ఇది ఒక రకం గా లిమిటేషనే! రామనవమి కి మన TV ల వాళ్ళకీ, పందిళ్ళ వాళ్ళకీ వేయటానికి మరో చిత్రగీతాలు దొరికాయి!! రొటీన్ పాటల లా చూస్తే, ఈ చిత్రం పాటలు నిరాశ పరుస్తాయి అనే చెప్పాలి!

ఊరేగి రావయ్యా

దీనిని పాడింది శంకర్ మహాదేవన్, రాసింది వేటూరి. ఏదో సంబరం లో పాట అనిపిస్తుంది. హోరు ఎక్కువ అయింది అనిపించింది. గాయకుడు శంకర్ మహాదేవన్ స్వరం చాలా గట్టిది. అలాంటిది ఆయన స్వరం కూడా హోరులో కలిసిపోయినట్టు అనిపించింది అంటే, సంగీతం స్థాయి ని ఊహించుకోండి. మధ్యలో హనుమాన స్తోత్రం కోరస్ బాగుంది. ట్యూన్ లో కొత్తదనం ఏమీ లేదు. పైగా మధ్యలో వచ్చిన సంగీతం బిట్ వేరే పాటల్లో పిన్న బిట్!! వేటూరి సాహిత్యం గురించి చెప్పాలంటే, అది కూడా ఏమంత ప్రత్యేకంగా లేదు. వ్యావహారిక బాషలో హనుమంతుడి గురించి వర్ణించే పాట! రామనవమి పందిళ్ళలో మోగే అవకాశలు బోలెడు వున్నాయి తప్ప, పిడిగా ఇంట్లో రిలాక్స్ అవటానికి పినే బైపు పాట కాదు! (6/10)

రామ రామ రఘురామా

దీనిని పాడింది మల్లిఖార్జున్, రాసింది సిరివెన్నెల సీతారామశాస్త్రి. గాయకుడి స్వరం చాలా బాగుంది. యువ నాయకుడు

నితిన్ కి బాగా సూట్ అవుతుంది ఈ స్వరం. చక్కగా మృదువుగా మొదలవుతుంది. కాకపోతే, చరణాల్లో హై పిచ్ లో కొంచెం ఇబ్బంది పడ్డారు! రామభక్త హనుమంతుడి కరుణాకటాక్షాలు కోరే పాట. సంగీతం కూడా కేవలం సంప్రదాయ వాయిద్యాలతో సమకూర్చారు. ట్యూన్ లో పెద్ద కొత్తదనం లేదు. చరణాల్లో మరీ హై పిచ్ లేకుండా వుండివుంటే, ఇంకా బాగుండేదెమో అనిపించింది! (7/10)

అవ్వాయి తువ్వాయి

దీనిని పాడింది టిప్పు, శ్రేయా ఘోశల్. రాసింది సిరివెన్నెల సీతారామశాస్త్రి. ఈ రేంజ్ లో శ్రేయా ఘోశల్ స్వరం నాకు అంతగా నచ్చదు. హై పిచ్ లో ఆమె కీచు తో ఇబ్బంది పడతారు.. కొండకచో అపస్వరాలు పలుకుతుంది ఆమె స్వరం! టిప్పు గావు కేకల రేంజ్ లో పాడారు కొన్ని చోట్ల! ఫిల్లర్ టీజింగ్ పాట!! పాటలో విషయం లేదు! (4/10)

పూల ఘుమ ఘుమ

దీనిని పాడింది శ్రేయా ఘోశల్, రాసింది సిరివెన్నెల సీతారామశాస్త్రి. అబ్బాయిని సెడ్యూస్ చేస్తూ అమ్మాయి పాడే పాట! శ్రేయా హై పిచ్ లో పాడి పాట ని పాడుచేసినట్టనిపించింది. పాట చివర్లో ఒక చోట కీచు కూడా పలికింది ఆమె స్వరం! ఆర్కెస్ట్రయిజేషన్ బాగున్నప్పటికీ, సంగీతం ఎక్కువ అయినట్టు అనిపించింది. పాట ట్యూన్ కొంచెం అయోమయం గా అనిపిస్తుంది మొదటి సారి విన్నప్పుడు. వినగా వినగా నచ్చచ్చు. సిరివెన్నెల చక్కటి సాహిత్యం వేస్ట్ అయినట్టు అనిపించింది. (7/10)

శ్లోకం

చిత్ర, కల్పన పాడిన ఈ శ్లోకం చిత్రం లో బేక్ గ్రౌండ్ లో వస్తుంది అనుకుంటా! తెరపై చూస్తే మరేమన్నా బాగుండాలి! వినటానికి ఫర్లేదు. (6/10)

తికమక మకతిక

దీనిని పాడింది S.P. బాలసుబ్రమణ్యం. S.P దీనిని చక్కగా పాడారు. అయినా ఆయన పాడటం వలన పాడైన పాటలు తెలుగులోనే లేవు! ట్యూన్, సంగీతం కూడా వెరైటీ గా వున్నాయి. సిరివెన్నెల సాహిత్యం కొంచెం తికమక పెడుతుంది! (7/10)

ఏ యోగమనుకోను

దీనిని కూడా పాడింది S.P. బాలసుబ్రమణ్యం. విషాద గీతం! హనుమంతుడిని భక్తుడు నిలదీస్తూ పాడే పాట. కుంకుడుకాయ రసం పాట! నా టైపు కాదు! (5/10)